Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 151 | Monday : 26.05.2025 | Price : 3/- | Pages : 4


అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :151 | సోమవారం : 26.05.2025 | వెల : 3 | పేజీలు : 4

# కుప్పంలో సొంత ఇంటివాడైన సీ.ఎం.చంద్రబాబు నాయుడు





**శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 25:** కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ శివపురం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం గృహప్రవేశ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజ కవర్గ కార్యకర్తలు ప్రజలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కుప్పం నియోజకవర్గంలో దాదాపు ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలురుణం తీర్చుకునేందుకు సీఎం చంద్రబాబు సొంతఇంటిని నిర్మించుకున్నారు. 2023లో శంకుస్థాపన చేసిత్వరితగతిన పూర్తి చేసుకుని 2025 మే 25 ఆదివారం ఉదయం ఐదు గంటలకు సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేష్, కోడలు బ్రాహ్మణి ,మనవడు దేవాన్ష్‌తో కలసి ముందుగా గోపూజ నిర్వహించి ఇంటికి గృహప్రవేశం చేశారు. అనంతరం ప్రత్యేక హెూమాలతో పాటు వారి కుటుంబ సాంప్రదాయబద్ధంగా పూజలు చేసి నారా బ్రాహ్మణిచే పాలు పొంగించారు. గృహప్రవేశానికి కేవలం కుప్పంనియోజకవర్గ ప్రజలకు మాత్రమే ఆహ్వానం పంపారు. దేశ వ్యాప్తంగా చంద్ర బాబు నాయుడుకి అనేక పరిచయాలు ఉన్నప్పటికీ కేవలం కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు కుప్పం నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ఆహ్వానం పంపి గృహప్రవేశానికి వచ్చిన సుమారు 35,000 మందికి 22 వంటకాలతో విందు భోజనాలుతో పాటు తాంబూలం కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గృహ ప్రవేశానికి వచ్చిన ప్రజలం దరికీ చంద్రబాబు ధన్యవాదాలు తెలియజేశారు. భువనమ్మ మాట్లాడుతూ కుప్పంలో సొంత ఇంటి పండుగగా జరిగిన ఈ కార్యక్రమం కు ఆమె మిక్కిలి సంతోష పడినట్లు తెలిపారు.లోకేష్ మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా తమ కుటుంబానికి అండగా నిలిచిన కుప్పం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సాయంత్రం కుప్పం నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి సమావేశమై కుప్పం అభివృద్ధిపై పలు సూచనలు చేశారు, ఆదివారం రాత్రి చంద్ర బాబు కుటుంబం తమనివాసంలోనే నిద్ర చేసి సోమవారం ఉదయం రోడ్డు మార్గంలో ఇక్కడి నుండి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమా నికి చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు,జిల్లాలోని ఎమ్మెల్యేలు అమర్నాథ్ రెడ్డి, పులివర్తి నాని, గురజాల, ఆరని శ్రీనివాసులు, మురళీమోహన్ , తదితరులు చంద్రబాబు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసీమవారిలో ఉన్నారు.సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. గృహప్రవేశ ఏర్పాట్లను గత మూడు రోజుల నుండి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.ఆర్ సురేష్ , మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, టీటీడీ పాలక మండల సభ్యుడు వైద్యం శాంతారాం,నాలుగు మండలాల తెలుగు దేశంపార్టీముఖ్య నేతలు పర్యవేక్షించారు.





## చల్లని కబురు..

- కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు
- ఈ మేరకు వాతావరణ శాఖ ఓ ప్రకటన
- నైరుతి రుతుపవనాలు రాకతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో వర్షం
- కేరళ రాజధాని తిరువనంతపురంలో గాలి వాన బీభత్సం



## విండోషేడ్స్ మూసి ఉంచాలి

- వాణిజ్య విమానాలకు డీజీసీఏ కీలక సూచన
- మరీ ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు ఉన్న పశ్చిమ భారత స్థావరాల వద్ద ఈ సూచన తప్పక పాటించాలి
- విమానం టేకాఫ్ అయిన తర్వాత 10వేల అడుగుల ఎత్తుకు వెళ్లేవరకు, ల్యాండింగ్ సమయంలో ఈ ఎత్తుకు దిగిన తర్వాత ఆ నిబంధన వర్తిస్తుంది.

## ఆపరేషన్ సిందూర్..

# మేడిన్ ఇండియా విజయం

- ఉగ్ర పోరులో కీలక మలుపు..
- ఇది కేవలం సైనిక చర్య కాదు భారత్ పరివర్తనకు నిదర్శనం: ప్రధాని



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, న్యూఢిల్లీ,** 'ఆపరేషన్ సిందూర్' టెర్రరిజంపై పోరులో కీలక మలుపుగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'మేడిన్ ఇండియా' ఆయుధాలు, వ్యవస్థలు దీని విజయంలో కీలక భూమిక నిర్వహించాయన్నారు. 'ఇవాళ దేశం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమైంది. భారత్ అసలు బలం ఇదే. ఈ సందర్భంగా దేశవాసులందరినీ ఒకటి కోరుతున్నాను. అవకాశం ఉన్న చోట.. మన జీవనావసరాలకు దేశీయంగా ఉత్పత్తి అయ్యే వస్తువులను మాత్రమే వాడదామని అందరం ప్రతిజ్ఞ చేద్దాం' అని పిలుపిచ్చారు. ప్రతి నెలా చివరి ఆదివారం ఆకాశవాణిలో ప్రధాని 'మన్ కీ బాత్' ప్రసంగం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆదివారం 122వ సంచికలో పాకిస్థాన్, దాని ప్రేరిత ఉగ్రవాదులపై 'ఆపరేషన్ సిందూర్' గురించి వివరించారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉపముఖ్య మంత్రులు, నేతలు ఢిల్లీలో మూకుమ్మడిగా ఈ కార్యక్రమం విన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి 'మన్ కీ బాత్'లో మోదీ మాట్లాడారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీవోకే)ల్లో భారత సైన్యం నాశనం చేసిన ఉగ్రవాద స్థావరాల ఫొటోలను ఈ సందర్భంగా ఆయన విడుదల చేశారు. ప్రధానంగా పీవోకేలో ధ్వంసమైన గుల్బార్, అబ్బాస్, బర్నాలా క్యాంపుల గురించి ప్రస్తావించారు. జమ్మూ కశ్మీరులోని రాజౌరీ, పూంచ్‌లలో కార్యకలాపాలు నిర్వహించే లష్కరే తయ్యబా టెర్రరిస్టులకు గుల్బార్ శిబిరం ప్రధాన స్థావరం. అబ్బాస్... లష్కరే ఆత్మాహుతి బాంబర్ల శిక్షణకు సంబంధించిన కీలక కేంద్రం.ఆయుధ శిక్షణ, ఐఈడీల తయారీని బర్నాలాలో నేర్పుతారు. ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు కచ్చితత్వంతో దాడియడం అసాధారణమని మోదీ అన్నారు. 'మన ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది, ఆపరేషన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరి శ్రమకూ ఈ విజయం చిహ్నం.

- మిగతా3లో




## చెన్నై చేరుకున్న

# పవన్ కళ్యాణ్

- రేపు చెన్నైలో 'వన్ నేషన్... వన్ ఎలక్షన్' సెమినార్
- ముఖ్య అతిథిగా పాల్గొననున్న పవన్ కళ్యాణ్
- ఎయిర్ పోర్టులో, హెూటల్ వద్ద పవన్ కు ఘనస్వాగతం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, చెన్నై** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదివారం రాత్రి చెన్నై నగరానికి విచ్చేశారు. 'వన్ నేషన్... వన్ ఎలక్షన్' (ఒకే దేశం... ఒకే ఎన్నిక) అనే అంశంపై సోమవారం ఉదయం చెన్నైలో జరగనున్న ఒక కీలక సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. - మిగతా3లో

- కేరళలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అక్రమ క్వార్ట్జ్ మైనింగ్ కేసులో
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ఆరోపణలు
- కొంతకాలంగా తప్పించుకు తిరుగుతున్న వైసీపీ నేత
- నేడు కేరళలో అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు
- నెల్లూరు జిల్లాలో ఫిబ్రవరిలో నమోదైన కేసు,
- అక్రమ తవ్వకాలు, రవాణా ఆరోపణలు
- ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు,
- సుప్రీంకోర్టును ఆశ్రయించినా దొరకని ఊరట







**చిత్తూరు** అప్పు తీసుకోవడమే ఆ కుటుంబం చేసిన నేరం. కేవలం రూ. 25 వేలు అప్పు తీసుకున్న పాపానికి ఆ కుటుంబమంతా రుణం తీసుకున్న వ్యక్తి వద్ద వెట్టి చాకిరీ చేసింది. ఆ క్రమంలో అప్పు తీసుకున్న ఇంటి యజమానే కాదు.. అతడి కుమారుడు సైతం మరణించాడు. ఈ ఘటన ఉమ్మడి చిత్తూరు జిల్లా తిరుపతిలో చోటు చేసుకుంది. - మిగతా3లో

## అంగరంగ వైభవంగా ముఖ్యమంత్రి నూతన గృహప్రవేశం

### తరలివచ్చిన ప్రజానీకం.. అభినందనలు తెలిపిన నారా కుటుంబం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 25:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజక వర్గం శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ శివపురం వద్ద నూతనంగా నిర్మించిన సొంతింటి గృహప్రవేశానికి కుప్పం నియోజకవర్గం నలు మూలల నుండి అశేష ప్రజానీకం హాజరై వారి అభిమానాన్ని చాటుకున్నారు. కుప్పం ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సతీమణి నారా భువనేశ్వరి, వీరి తనయుడు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, వీరి సతీమణి నారా బ్రాహ్మణి లతో కలసి అంగరంగ వైభవంగా నూతన సొంతింటి గృహప్రవేశాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి వారి అనుగ్రహంతో వేద పండితులచే హెూమం నిర్వహించి శాస్రోత్తంగా ఈ కార్యక్రమాన్ని నారావారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ నూతన సొంతింటి గృహప్రవేశ కార్యక్రమానికి కుప్పం నియోజక వర్గం ప్రజలను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. ముఖ్యమంత్రి కుటుంబం ఆహ్వానం మేరకు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి వారింటి గృహప్రవేశంగా భావించి, వచ్చి నారావారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దంపతులు ఆత్మీయంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి దంపతులు స్వయాన అంత అభిమానం చూపడంతో గృహప్రవేశానికి వచ్చిన ఆశేష ప్రజానీకం సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి వచ్చిన అశేష ప్రజానీకం ముఖ్యమంత్రి దంపతులతో ఫోటోలు దిగడం మరపురాని జ్ఞాపకంగా వారి హృదయాల లో నిలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, కడా పిడి వికాస్ మర్మత్, డి.ఎఫ్.ఓ భరణి లను ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి నూతన సొంతింటి వద్ద భద్రతా ఏర్పాట్లను అనంతపురం రేంజ్ డిఐజి షిమోషి, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పర్యవేక్షించారు. యువ కిరణం, ముఖ్యమంత్రి తనయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తో సెల్ఫీలు దిగేందుకు యువత, మహిళలు క్యూ కట్టారు. వారి అభిమానాన్ని తెలుసుకున్న యువనేత వారి సెల్ ఫోన్‌లో సెల్ఫీలు తీసి ఇవ్వడం యువతకు, మహిళలకు మరింత ఆనందాన్ని కల్పించింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యమంత్రి సొంత ఇంటి గృహప్రవేశ ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు, చిత్తూరు, పూతలపట్టు, నగరి, చంద్రగిరి, తిరుపతి శాసన సభ్యులు ఎన్.అమర నాథ్ రెడ్డి, గురజాల జగన్మోహన్, కే. మురళీ మోహన్, గాలి బాను ప్రకాష్, పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివాని శ్రీనివాసులు, నాయకులు డాక్టర్ సురేష్ బాబు, రాజ్ కుమార్, కన్నన్, రాజారామ్, ప్రజా ప్రతి నిధులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





### ఏపీ సీఎం నూతన గృహ ప్రవేశ మహెూత్సవ కార్యక్రమానికి హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 25:**
కుప్పం నియోజకవర్గం, శాంతి పురం మండలం, శివపురం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హాజరైయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి దంపతులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే సీ.కే.బాబు తదితరులు ఉన్నారు.

## ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 25:**
చౌడేపల్లిమండల కేంద్రమైన చౌడేపల్లిలో ఆదివారం నిర్వహించిన ఆయుర్వేద ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గల సచివాలయంలో సత్సంగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చౌడేపల్లి సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూత్రాలను తెలిపారు. సత్సంగ్ ఫౌండేషన్ వైద్య నిపుణులు సుజాత రామచంద్రన్ నిఖిల ఫౌండేషన్ మేనేజర్ నగేష్ స్థానికులు పాల్గొన్నారు.

### బోయకొండ గంగమ్మ సేవలో

## జిల్లా జడ్జి అరుణ సారిక





**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే25:**
శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను జిల్లా న్యాయ మూర్తి అరుణ సారిక దర్శించుకున్నారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మండపంలో వేద ఆశీర్వాదం అమ్మవారి మెమెంటో పవిత్ర తీర్థప్ర సాదాలు అందించి సత్కరించారు. ఎస్ఐ నాగేశ్వరరావు ఆలయ అధికార సిబ్బంది, న్యాయ మూర్తి అరుణ సారిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 25:**
చౌడేపల్లిస్థానిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 1991/ 92 పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక జరిగింది.పట్టణానికి సమీపంలోని కడియాల శరత్ వారి తోటలో పూర్వపు విద్యార్థులు కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. తాము చదువుకున్న పాఠశాల గురించి ,అదే విధంగా చిన్నతనంలో చేసిన చిలిపితనా న్ని నెమరు వేసుకున్నారు. 33 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారందరూ కుటుంబ వ్యవహారాలను అడిగి తెలుసుకుని ప్రస్తుతం వారి స్థితిగతులను సమావేశంలో చర్చించుకున్నారు. రాబోయే కాలంలో సమాజానికి చేపట్టబోయే కార్యక్రమాలపై దిశా నిర్దేశంచేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి 1991/92 పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయకొండపై తరగని భక్తుల రద్దీ



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 25:**
చౌడేపల్లి మండలంలోని ప్రముఖ క్షేత్రం బోయకొండపై ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది వేసవి సెలవులు కావడంతో కర్ణాటక తమిళనాడు తెలం గాణ ఇతర ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు కొండకు తరలివచ్చారు. దీంతో ఎక్కడ చూసినా భక్త జన సందోహం నెలకొని ఉంది. ముఖ్యంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూ లైన్ లన్నీ భక్తులతో కిటకిటలాడాయి కొండ దినాన్ని పురస్కరించుకుని ఉదయాన్నే అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో గంగమ్మకు విశేషాలు అభిషేకము అలంకరణ గావించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం క్యూలైన్లలో పెద్ద భోగం చిన్న భోగం వద్ద కొండ కింద యాత్రి కుల వసతి సౌకర్యాలను సమకూర్చారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది సేవలందించారు.

### శ్రీకాళహస్తి దేవస్థానం భూముల్లో

## అక్రమ కట్టడాలు పనులు నిలుపుదల



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 25:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో నిత్యం జరిగేఅన్నదానం ప్రసాదాల లడ్డుపోటు నుంచి వచ్చే నీరు గుడ్డేరు కాలవలు కలుపుతారు. కానీ కొంతమంది దేవస్థానం భూముల్లో అక్రమ కట్టడాలు పనులు గుర్తించిన దేవస్థానం అధికారులు దేవస్థానం కార్యనిర్వణాధికారి సమాచారాన్ని తెలియజేశారు. దేవస్థానం కార్య నిర్వణాధికారి ఆదేశాలకు మేరకు వెంటనే దేవస్థానం అధికారులు దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ నాగభూషణం, యాదవ్ తన సిబ్బందితో హటావోటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్రమ కట్టడాలను పనుల్లో నిలుపుదల చేసి కట్టడాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి సూపర్డెంట్ నాగ భూషణం యాదవ్ దేవస్థానం వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ దేవస్థానం అసిస్టెంట్ సిఎస్ఓ సుదర్శన్ రెడ్డి, హెూంగార్డులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

### చంద్రబాబుకు ఇంద్రుడు తోడు

## బాబు గృహప్రవేశం వేల ఆకాశంలో అద్భుతం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 25:**
కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్త ఇంట్లోకి గృహప్రవేశం చేశారు. ఆదివారం అంగరంగ వైభవంగా తెలుగు తమ్ముళ్లు తోడుగా కుప్పం నియోజకవర్గ ప్రజలు అండగా జరిగిన ఈ మహెూత్సవం చరిత్రలో నిలిచిపోతుందని తెలుగుదేశం శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సందర్భంలో ఆకాశంలో అద్భుతం జరిగింది. చంద్రన్న నూతన ఇంట్లోకి ప్రవేశం చేస్తున్న సందర్భంలో ఆకాశంలో చంద్రన్న గృహానికి సమీపంలో ఇంద్రధనస్సు ఏర్పడి తెలుగుదేశం శ్రేణుల్లో జోష్ నింపింది. ఇంద్రుడు కూడా చంద్రుడికి తోడుగా ఉన్నాడంటూ తెలుగుదేశం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మించిన గృహంలోకి నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణిలు పాలు పొంగించి నూతన గృహప్రవేశం చేశారు. అనంతరం దేశీయ వంటకాలతో ఆహ్వానితులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలకు విందు ఏర్పాటు చేశారు. ఆకాశంలో ఏర్పడిన అద్భుతం చూసి ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా కొత్తపల్లి మహాభారత ఉత్సవాలు

### అలరించిన భాగవతరిణి సుమతి హరికథ



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 25:**
ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ ద్రౌపతి ధర్మరాజుల సమేత ఆలయం వద్ద మహాభారత ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దుర్యోధన వద్ద అందరిని ఆకట్టు కుంది ప్రతిరోజు తిరుపతి చెందిన భాగవ తారిణి సుమతి ఆధ్వర్యంలో మధ్యాహ్నం హరికథ కాలక్షేపం అందరినీ ఆకట్టుకుంటు న్నాయి. సుమతి హరికథ తో పాటు మధ్య మధ్యలో పాటల పాడుతూ హరికథ చెప్పడంతో భక్తులను గ్రామస్తులను ప్రత్యేకంగా ఆకట్టుకుం టున్నాయి. ఈ భాగవతరిణి సుమారు 7 మహాభారత ఉత్సవాల్లో హరికథ చెప్పడంలో పాల్గొన్నారు. భాగవతరిణి సుమతి హరికథ చెప్పడంలో నవరసాలు దాగి ఉండడంతో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా హరికథను ఆలకిస్తు న్నారు అని ఆలయ ధర్మకర్త నాగరాజుతెలిపారు. ఈ కార్యక్రమంలో హార్మోనిస్ట్ వెంకటరమణ తబలా మాస్టర్ సుధాకర్ వయోలిన్ హేమకుమార్ గ్రామ పెద్దలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నాయకుల కార్యకర్తల అభిప్రాయం మేరకే

## మండల అధ్యక్షులుగా నిర్ణయిస్తా...

**ఎమ్మెల్యే డాక్టర్ థామస్**

**90 ఎం.ఎల్ బ్యాచ్ లేనిపోని ఆరోపణలు సృష్టిస్తే.. వారికి పుట్టగతులు ఉండవు..**
**కడపలో జరిగే మహానాడు లో అందరూ పాల్గొని విజయవంతం చేయండి**



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 25:**
గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో నాయకుల కార్యకర్తల అభిప్రాయం మేరకే మండల అధ్యక్షులుగా నిర్ణయిస్తా నా సొంత నిర్ణయాలు తీసుకోను అని ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు ఆదివారం ఎస్ఆర్ పురం మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు ఈ విస్తృత స్థాయి సమావేశానికి వేలాదిగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తరలి రావడంతో పార్టీ కార్యాలయం పైనుంచి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ నాపైన 90 ఎం.ఎల్ బ్యాచ్ లేనిపోని ఆరోపణలు చేస్తూ నన్ను ఇబ్బంది పెట్టాలని చూస్తే వారికి పుట్టగతులు లేకుండా చేస్తా నేను ఎక్కడైనా మండల దీక్షల పదవి కోసం డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే నేను గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ 90 ఎం.ఎల్ బ్యాచ్‌కి సవాల్ విసిరారు అలాగే 27 28 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడు లో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని తెలియజేశారు అలాగే ప్రతి మండలానికి ఎన్ని బస్సులు అవసరం ఉన్నా ముందుగానే నాకు తెలియజేస్తే అన్ని బస్సులు ఏర్పాటు చేసుకొని అందరూ పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు జిల్లా తెలుగుదేశం నాయకులు గంధమనేని రాజశేఖర్ నాయుడు మునివర్ధనాయుడు, మాజీ మండల అధ్యక్షుడు రుద్రప్ప నాయుడు, మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు పైనేని మురళి నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు జయరాజ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ మాజీ ఎంపీపీ ఇందిరమ్మ పాలసముద్రం మండలం టిడిపి యువ నాయకుడు శివ కార్వేటి నగరం మండలం మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు టిడిపి యువ నాయకుడు మురళి రాజు కార్వేటినగరం మండల అధ్యక్షుడు చెంగల్రాయ్ యాదవ్, గంగాధర్ నెల్లూరు మండల అధ్యక్షుడు స్వామి దాసు, పెనుమూరు మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు,పుల్లూరు బాబు మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్, పైనేని ధనుంజయ నాయుడు గజేంద్ర మైనారిటీ నాయకుడు మాబు భాష, ఆరు మండలాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు అలాగే వేలాదిమందిగా తరలి రావడంతో కార్వేటినగరం ఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఎస్ఐ రాజ్ కుమార్ ను పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ కార్యక్రమం



**బుచ్చినాయుడు కండ్రిగ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 25:**
సత్యవేడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కొప్పుల లావణ్య కుమార్ ఆదేశాలు మేరకు బుచ్చినాయుడు కండ్రిగ మండల అధ్యక్షుడు బాషా ఆధ్వర్యంలో కాటూరు గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సభ్యత్వ నమోదు పార్టీ కోసం కష్టపడే ప్రతి జనసైనికుడికి వాళ్ళ కుటుంబ సభ్యులకి భరోసా ఇస్తుంది. ఈసారి అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలని ప్రతి వాలంటీర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బుగ్గల కృష్ణ, కార్యదర్శి గురవయ్య, సంయుక్త కార్యదర్శులు మురళి, లతీష్, వేలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్..
# మేడిన్ ఇండియా విజయం

-మొదటిపేజీ తరువాయి

ఆపరేషన్‌సిందూర్ యావజ్జాతిలో దేశభక్తి భావన చొప్పించింది' అని చెప్పారు. 'ఆపరేషన్ విజయవంతానికి.. ఆత్మనిర్భర భారత్ స్ఫూర్తితో దేశీయంగా పెరిగిన రక్షణ సామర్థ్యం ప్రధాన కారణం. దేశీయంగా రూపుదిద్దుకున్న ఆయుధాలు, టెక్నాలజీ శక్తికి మన సైనికుల శౌర్యం తోడయింది. ఆపరేషన్ సిందూర్.. స్థానికత కోసం గళమెత్తేందుకు (వోకల్ ఫర్ లోకల్') సరికొత్త ఉత్తేజాన్ని ఇచ్చింది. ఇది దేశభక్తిని ఇనుమడింపజేయడమే గాక.. స్వావలంబన స్ఫూర్తిని కూడా బలోపేతం చేసింది. మనందరం ఒక్క అడుగు ముందుకేస్తే భారత పురోగతికి పెద్దఎత్తున తోడ్పడుతుంది' అని మోదీ ఉద్ఘాటించారు. 'వోకల్ ఫర్ లోకల్' ఉద్యమంలో భాగంగా చాలా మంది భారతీయులు.. తమ సెలవు దినాలను దేశీయంగానే గడపాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. పలువురు యువత భారత్‌లోనే పెళ్లి చేసుకుంటామని అంటున్నారన్నారు. టర్కీ నగరం ఇస్తాంబుల్ నగరం అంతర్జాతీయంగా పెళ్లిళ్లకు పెట్టింది పేరు. అయితే, ఆ దేశం ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కు మద్దతివ్వడంతో టర్కీని బాయ్‌కాట్ చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది ఈ నేపథ్యంలో మోదీ విదేశాల్లో పెళ్లిళ్ల అంశాన్ని ప్రస్తావించడం విశేషం.

**మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో అభివృద్ధి**

మావోయిజంపై సమైక్య పోరాటం ఫలితాలిస్తోందని ప్రధాని చెప్పారు. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో అభివృద్ధి, విద్య ముందంజలో ఉన్నాయని తెలిపారు. 'మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో కతేజ్‌వారీ వంటి మారుమూల ప్రాంతాలు, ఛత్తీసగఢ్‌లోని దంతెవాడ ప్రాంతంలో విద్య, బస్సు సర్వీసుల వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఛత్తీసగఢ్ క్లాస్ 10 పరీక్షల్లో 95 శాతం ఫలితాలతో దంతెవాడ జిల్లా అగ్ర స్థానంలో నిలువగా.. క్లాస్ 12 ఫలితాల్లో ఆరో ర్యాంకు లభించిందని చెప్పారు.. బస్తర్ ఒలింపిక్స్, సైన్స్ లేబొరేటరీల




గురించి ప్రముఖంగా ప్రస్తావించారు.

**'యోగాంధ్ర', సంగారెడ్డి మహిళలు భేష్**

యోగా మన జీవన విధానాన్ని మారుస్తుందని.. ప్రజలంతా దానిని అనుసరించాలని ప్రధాని పిలుపిచ్చారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 10 లక్షల మంది యోగా ప్రాక్టీషనర్స్‌ను సృష్టించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర' అభియాన్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యోగా సంస్కృతిని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. ఆ రోజు తాను విశాఖ వెళ్తున్నానని, అక్కడ జరిగే యోగా కార్యక్రమంలో పాల్గొనే అవకాశం తనకు లభించిందని తెలిపారు. విశాఖపట్నం, గురుగ్రామ్ వంటి నగరాల్లో కొన్ని స్టార్టప్‌లు పేపర్ రీసైక్లింగ్‌లో వినూత్న పద్ధతులను అవలంబిస్తున్నాయని వ్యాఖ్యానించారు. సాంకేతికత, సంకల్పం కలిసి నడిచినప్పుడు మార్పు సాధ్యమేనని తెలంగాణలోని సంగారెడ్డి మహిళలు నిరూపిస్తున్నారని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో కొంతకాలం కిందటి వరకు ఇతరులపై ఆధారపడ్డ మహిళలు ఇప్పుడు స్వయంగా డ్రోన్లను ఆపరేట్ చేస్తూ 50 ఎకరాల భూమిలో మందులను పిచికారీ చేస్తున్నారని అన్నారు. వారు 'డ్రోన్ ఆపరేటర్లు'గా కాదు.. 'స్కై వారియర్స్'గా గుర్తింపు పొందారని కితాబిచ్చారు. ఉదయం మూడు గంటలు, సాయంత్రం రెండు గంటలు పని చేస్తూ మహిళలు మందుల పిచికారీ పని పూర్తి చేస్తున్నారని తెలిపారు.

# కూటమి కుంపట్లు...

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమిని ఏర్పాటు చేసుకుని అధికారంలోకి వచ్చారు కానీ, టీడీపీ నేతల్లో మాత్రం చాలా చోట్ల అసంతృప్తులు తలెత్తుతున్నాయి. తెలుగుదేశం పార్టీకి యాభై వసంతాల చరిత్ర ఉండటంతో ఎందరో నేతలు ఉన్నారు. వారంతా ఎప్పుడు అధికారంలోకి వచ్చినా తమకు పదవులు గ్యారంటీ అన్న నమ్మకంతో ఉన్నారు. గతంలో బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ కమలం పార్టీకి తక్కువ స్థాయిలో పదవులు ఇచ్చేవారు. ఎక్కువ పదవులు తెలుగుదేశం పార్టీ నేతలకు ఇచ్చేవారు. కానీ ఈసారి మాత్రం మూడు పార్టీలు కలసిపోటీ చేయడంతో జనసేన, బీజేపీలకు కూడా పదవులు ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో టీడీపీ నేతలను పక్కన పెట్టాల్సి వస్తుంది. చంద్రబాబు నాయుడుకు పార్టీ నేతలకు పదవులు ఇద్దామని మనసులో ఉన్నప్పటికీ మిత్రులకు కూడా న్యాయం చేయాలని భావించి వారికి విధిలేని పరిస్థితుల్లో కేటాయించాల్సి వస్తుంది. ఇక ఈ సమస్య ఎక్కువగా ఉభయ గోదావరి జిల్లాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లా టీడీపీనేతలు అసంతృప్తిగా ఉన్నట్లు వారి మాటలను బట్టి తెలుస్తుంది. మినీ మహానాడుల్లోనే ఈ విషయం బయటపడుతుంది. నేతలు తమకు పదవులు దక్కడం లేదన్న నిరాశలో ఉన్నారు. తాము కలసి పనిచేస్తేనే మొన్నటి ఎన్నికల్లో జనసేన గెలిచిందని, అయితే అన్ని పదవులు జనసేనకు కేటాయించడంపై టీడీపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. నామినేటెడ్ పోస్టుల కోసం ఇన్నాళ్లు ఎదురు చూసిన నేతలు వరసగా జనసేన నేతలకు పదవులు దక్కుతుండటంతో సభల్లోనే ఓపెన్ అయిపోతున్నారు. తాము పార్టీ కోసం పడిన కష్టానికి ప్రతిఫలం ఎక్కడ అంటూ ప్రశ్నిస్తున్నారు. కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కూడా ఇదే తరహాలో



వ్యాఖ్యానించడంతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. కాకినాడ రూరల్ నియోజకవర్గానికి ఇప్పటి వరకూ టీడీపీ ఇన్ ఛార్జిని నియమించకపోవడాన్ని కూడా తప్పుపడుతున్నారు. జనసేన ఎమ్మెల్యే అక్కడ ఉన్నప్పటికీ పార్టీ క్యాడర్ కోసం పనిచేయడానికి ఒక ఇన్ ఛార్జి కావాల్సి ఉంటుంది కదా? అని అంటున్నారు. అందుకే తూర్పు గోదావరి జిల్లా అంటే కేవలం జనసేన మాత్రమే కాదని, టీడీపీ తొలి నుంచి బలంగా ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.. ఇక విశాఖ జిల్లాలోనూ సీనియర్ నేత బండారు సత్యనారాణమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి నిధులను తమకు ఎక్కువగా విడుదల చేయలేదని ఆయన అన్నారు. తన నియోజకవర్గంపై ఎందుకంత వివక్ష అంటూ అంటూ ఆయన ప్రశ్నించడమే కాకుండా తన నియోజకవర్గానికి కేవలం మూడు కోట్లు మాత్రమే కేటాయించారని, మిగిలిన నియోజకవర్గాలకు ఏడు కోట్ల రూపాయలు కేటాయించారని, ఇదెక్కడి న్యాయం అంటూ ప్రశ్నించారు. తన నియోజకవర్గ సమస్యలను పరిష్కరించలేక పోతున్నందుకు ప్రజలకు తానే క్షమాపణ చెబుతానని ఆయన అన్నారు. ఇలా రాయలసీమ, ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి జిల్లాల్లో తెలుగు తమ్ముళ్లలో ఈ రకమైన అసంతృప్తి ఉంది. మరి వీటిని ఎలా పారదోలతారన్నది చూడాల్సి ఉంది.

-మొదటిపేజీ తరువాయి

ఇంతకీ ఏం జరిగిందంటే.. గిరిజన తెగకు చెందిన చెంచయ్య.. బాతుల పెంపకం దారుడి వద్ద రూ. 25 వేలు అప్పు తీసుకున్నారు. దీంతో సదరు పెంపకందారుడి వద్ద చెంచయ్యతోపాటు అతడి భార్య అంకమ్మ, వారి ముగ్గురు పిల్లలు చాలా కాలంగా వెట్టి చాకిరి చేస్తున్నారు. ఇంతలో చెంచయ్య తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో అతడి కుటుంబం వెట్టి చాకిరిలోనే కొనసాగింది. అయితే సమయం, సందర్భంగా లేకుండా వెట్టి చాకిరి చేయడంతో అంకమ్మ కుటుంబం విసిగిపోయింది. రుణం చెల్లించి వెళ్లిపోతామంటూ బాతుల పెంపకందారుడి వద్ద అంకమ్మ తన పిల్లలతో మ్నొర పెట్టుకుంది. అయితే ఒక కుమారుడిని తన వద్ద పూచీకత్తుగా ఉంచి వెళ్లాలని ఆమెకు సూచించాడు. దీంతో చేసేదేమీ లేక అంకమ్మ.. తన కుమారుల్లో ఒకరిని అతడి వద్ద విడిచి వెళ్లింది. మధ్య మధ్యలో తన కుమారుడికి ఫోన్ చేసి క్షేమ సమాచారాన్ని తెలుసుకునేది. ఈ క్రమంలో తనను తీసుకెళ్లాలంటూ బాలుడు తన తల్లిని వేడుకునేవాడు. సాధ్యమైనంత త్వరగా తీసుకెళ్తానంటూ చిన్నారికి ఆ తల్లి భరోసా ఇచ్చేది. అయితే కొన్ని రోజుల క్రితం ఎప్పటిలాగానే కుమారుడికి అంకమ్మ ఫోన్ చేసింది. అయితే బాతుల పెంపకందారుడు స్పందిస్తూ.. నీ కుమారుడు మా ఇంటి నుంచి పారిపోయాడంటూ ఆమెకు చెప్పాడు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఇదే మాట చెప్పుకొచ్చాడు. దీంతో సందేహించిన సదరు మహిళ.. గిరిజన తెగకు చెందిన పెద్దలను కలిసి విషయాన్ని వివరించింది. వారంతా బాతుల పెంపకందారుడి నివాసానికి వెళ్లి వివరణ కోరారు. అయితే, అంకమ్మ కుమారుడు అనారోగ్యం కారణంగా మరణించాడని తెలిపాడు బాతుల పెంపకందారుడు. అంతేకాదు.. బాలుడి మృతదేహాన్ని తమిళనాడు కాంచీపురంలోని తన అత్తమామల ఇంటి వద్ద పూడ్చిపెట్టానంటూ వివరించాడు. దీంతో అంకమ్మ కన్నీరుమున్నీరుగా విలపించింది. భర్తపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమె కుమారుడి మరణవార్త విని తల్లడిల్లింది. వెంటనే పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు పలు సెక్షన్ల




కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఆ క్రమంలో కాంచీపురంలో కుమారుడి మృతదేహాన్ని వెలికితీసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. అతడి మృతదేహాన్ని వెలికి తీసేందుకు చర్యలు చేపట్టడంతో.. అక్కడే ఉన్న అంకమ్మ బిగ్గరగా రోదించింది. ఈ సంఘటన స్థానికులకు తీవ్రంగా కలిచివేసింది. అంతేకాకుండా.. బాతుల పెంపకందారుడిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఈ ఘటనపై తిరుపతి జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ వ్యవహారంలో బాతుల పెంపకందారుడిపై తీవ్ర చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల ఈ గిరిజన తెగకు చెందిన దాదాపు 50మందిని వెట్టి చాకిరి నుంచి రక్షించామని జిల్లా కలెక్టర్ వివరించారు.


## చెన్నై చేరుకున్న పవన్ కల్యాణ్



-మొదటిపేజీ తరువాయి

అంతకుముందు, ఆదివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఆ సమావేశం ముగిసిన వెంటనే ఆయన నేరుగా చెన్నైకి బయలుదేరి వెళ్లారు. చెన్నై విమానాశ్రయంలో పవన్ కల్యాణ్ కు ఆత్మీయ స్వాగతం లభించింది. తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందరరాజన్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వీరితో పాటు తమిళనాడుకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, పర్యావరణవేత్త కె.ఎస్. రాధాకృష్ణన్, తమిళనాడు బీజేపీ నాయకులు ఎం. చక్రవర్తి, అర్జున మూర్తి, అమర్ ప్రసాద్ రెడ్డి తదితరులు కూడా విమానాశ్రయానికి వచ్చి పవన్ కల్యాణ్ కు ఘనంగా స్వాగతం తెలియజేశారు. పవన్ రాక వార్త తెలుసుకున్న జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో చెన్నై విమానాశ్రయానికి చేరుకున్నారు. పార్టీ జెండాలను ప్రదర్శిస్తూ, జయజయధ్వానాలు చేస్తూ తమ నేతకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం, పవన్ కల్యాణ్ హోటల్ వద్దకు చేరుకోగా, అక్కడ కూడా ఆయనకు స్వాగత ఏర్పాట్లు కొనసాగాయి. బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్, పలువురు ఇతర బీజేపీ నాయకులు హోటల్ వద్ద పవన్ కల్యాణ్ కు స్వాగతం పలికారు. సోమవారం జరగనున్న సెమినార్‌లో 'ఒకే దేశం... ఒకే ఎన్నిక' విధానంపై పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వెల్లడించనున్నారు.

## అక్రమ మైనింగ్ కేసులో
## మాజీ మంత్రి కాకాణి అరెస్ట్...




**కేరళ**

ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ క్వార్ట్జ్ మైనింగ్ కేసుకు సంబంధించి రాష్ట్ర మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా అరెస్టు నుంచి తప్పించుకు తిరుగుతున్న ఆయనను ఆదివారం నాడు కేరళలో ఆంధ్రప్రదేశ్ పోలీసు బృందం అదుపులోకి తీసుకుంది. సోమవారం ఆయనను నెల్లూరుకు తరలించే అవకాశాలున్నాయి. నెల్లూరు జిల్లాలో అక్రమంగా ఖనిజ సంపదను వెలికితీసి, అక్రమంగా రవాణా చేశారన్న ఆరోపణలపై గనులు, భూగర్భ వనరుల శాఖ ఫిర్యాదు మేరకు ఈ ఏడాది ఫిబ్రవరిలో కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి నెల్లూరు రూరల్ డీఎస్పీ ఆయనకు నోటీసులు జారీ చేసినప్పటికీ, కాకాణి పోలీసుల ఎదుట హాజరు కాలేదు. ఈ కేసులో నాలుగో నిందితుడిగా ఉన్న ఆయన, ముందస్తు బెయిల్ కోసం మొదట హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ ఆయనకు ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఆయన దేశం విడిచి పారిపోకుండా నిరోధించడానికి గత నెలలో పోలీసులు కాకాణి గోవర్ధన్ రెడ్డిపై లుక్అవుట్ నోటీసు కూడా జారీ చేసి, విమానాశ్రయాలు, ఓడరేవులకు సమాచారం అందించారు. వైసీపీ పాలనలో నెల్లూరు జిల్లాలో కాకాణి అక్రమ క్వార్ట్జ్ మైనింగ్‌కు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలున్నాయి. తాటిపర్తి సమీపంలో మైకా మైనింగ్ లీజు గడువు ముగిసినప్పటికీ, పొదలకూరు మండలం తోడేరు గ్రామం వద్ద క్వార్ట్జ్ తవ్వకాలు అక్రమంగా కొనసాగాయని ఆరోపణలున్నాయి. 2019లోనే తెలుగుదేశం పార్టీ నేత, సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ భారీ అక్రమ మైనింగ్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. గనులు, భూగర్భ వనరుల శాఖ జరిపిన విచారణలో 61,313 మెట్రిక్ టన్నుల క్వార్ట్జ్‌ను అక్రమంగా వెలికితీసి రవాణా చేసినట్లు, దీని ద్వారా జరిమానాలతో సహా ప్రభుత్వానికి సుమారు రూ.7.56 కోట్ల మేర ఆదాయ నష్టం వాటిల్లినట్లు తేలింది. గత ఏడాది టీడీపీ నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన విచారణలో, మైనింగ్‌లో ఉపయోగించే పేలుడు పదార్థాలను కాకాణి అక్రమంగా నిల్వ చేశారని, అక్రమ మైనింగ్‌ను ప్రశ్నించిన గిరిజనులను ఆయన బెదిరించారని కూడా ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.

## అన్నమయ్య జిల్లాకు
## ఆరు మండలాల బదిలీ

**చిత్తూరు కలెక్టరేట్**

అన్నమయ్య జిల్లాకు చిత్తూరు జిల్లా నుంచి ఆరు మండలాల బదిలీ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ జిల్లాల (ఏర్పాటు) చట్టం 1974 లోని 3వ విభాగపు 5వ ఉపవిభాగం కింద సంబంధిత ప్రాంతాల మెరుగైన పరిపాలన, అభివృద్ధి దృష్ట్యా అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తున్నట్లు ఈనెల 22న కలెక్టర్ సుమిత్‌కుమార్ పేరిట చిత్తూరు జిల్లా గెజిట్ ప్రచురితమైంది. పునర్విభజన, పునర్నిర్మాణ చట్ట ప్రకారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని ఈ మండలాలను అన్నమయ్య జిల్లాలోకి బదిలీచేస్తూ కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్ జారీచేశారు. ఈ మేరకు పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం, చిత్తూరు రెవెన్యూ డివిజన్‌లోని రొంపిచెర్ల, పులిచెర్ల మండలాలను అన్నమయ్య జిల్లా మదనపల్లె రెవెన్యూ డివిజన్‌కు బదిలీ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు గెజిట్ నోటిఫికేషన్‌లో వివరించారు. ఈ ప్రతిపాదనతో ప్రభావిత జిల్లాలోని నివాసితులనుంచి అభ్యంతరాలు, సూచనలను నెలరోజుల్లోగా (జూన్ 21లోగా) పంపుకోవచ్చని, వాటిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని కలెక్టర్ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అటువంటి అభ్యంతరాలు లేదా సూచనలను ఆంగ్లం లేదా తెలుగులో లిఖితపూర్వకంగా చిత్తూరు కలెక్టరేట్‌కు గడువు ముగిసేలోపు పంపాలని ఆ నోటిఫికేషన్‌లో కోరారు.

# సంపాదకీయం

## నాలుగేళ్ల 'అగ్నిపథ్' ఎవరి కోసం?

భారత్‌కు ఏడు పొరుగు దేశాలతో భూ, సముద్ర సరిహద్దులున్నాయి. ఇవి వరుసగా 14,868 కిమీ, 7,000 కిమీ (మొత్తం 21,868 కిమీ). ఒక్క బంగ్లాదేశ్‌తోనే 4,026 కిమీ భూ సరిహద్దు ఉంది. వీటిలో చాలా వరకు కంచె గాని, బి.ఎస్.ఎఫ్ పహారా గాని లేదు. ఇక, పాకిస్తాన్‌తో 3,323 కిమీ సరిహద్దు ఉంది. భారత్‌కు పొరుగు దేశాలతో సత్సంబంధాలనేవి గతానికి సంబంధించినవి. సోవియట్ రష్యా పతనం తర్వాత, యుద్ధ పరిస్థితిలో భారత్‌కు ప్రత్యక్షంగా అండగా నిలిచే దేశం ప్రపంచంలో మరేదీ లేదు. పైగా దేశంలో సైన్యం వినియోగం పెరుగుతోంది! అంతే కాదు. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధంలో పాల్గొనడం అసాధ్యం. ఈ పరిస్థితుల్లో, సైన్యాన్ని బలహీనపరిచే ఒక ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టడం చాలా ప్రమాదకరం. ఈ చర్యను ఖండించాలి కూడా. భారత ఆర్మీ 12 లక్షల మంది సైనికులతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద సైనిక దళం. ప్రతి సంవత్సరం 55,000 మంది సైనిక సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 60,000 మంది సైన్యంలోకి నియమితులవుతున్నారు. దేశంలోనే అతి పెద్ద ఉద్యోగ సంస్థ సైన్యం. భారత సైనికుల శారీరక, మానసిక బలం, వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణ, సామర్థ్యం, దేశభక్తి, త్యాగాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. దీనికి కారణం అధిక-నాణ్యత, దీర్ఘకాలిక సైనిక శిక్షణా పద్ధతులు. ఆర్మీ లోని ఒక్కో సైనికుడు ఏడు సంవత్సరాల పాటు అత్యంత కఠినమైన శిక్షణ పొందుతాడు. శిక్షణలో విజయం సాధించిన వారిని యుద్ధ భూమిలో సైనికులకు సహాయకులుగా నియమిస్తారు. అక్కడ అవసరమైన అనుభవాన్ని గడించడానికి సైనికులను సహాయకులుగా నియమిస్తారు. అప్పుడు వారు నేరుగా యుద్ధంలో పాల్గొనవచ్చు. సైనికులకు ఇటువంటి సుదీర్ఘ శిక్షణ ఇవ్వడమనేది చాలా సాధారణమైన విషయం. 15 సంవత్సరాలపాటు సైన్యంలో సేవ చేసిన ఒక సైనికుడు ఉద్యోగ విరమణ చేసినప్పుడు 7 సంవత్సరాల శిక్షణతో కూడిన 15 సంవత్సరాల పని అనుభవమున్న సైనికుడిని ఆర్మీ కోల్పోతుంది. కఠోరమైన వ్యాయామం, క్రమశిక్షణ, సమతుల ఆహారం, అనుకూలమైన పని వాతావరణం, ఐక్యతా భావం, దేశం కోసం పని చేయాలనే మక్కువ వంటివన్నీ పౌర సమాజంలోని తోటివారితో పోలిస్తే రిటైర్మెంట్ సమయంలో ఆర్మీ జవాన్ శారీరక, మానసిక ఆరోగ్యంతో చురుకుగా వుంటాడు. 32 నుంచి 36 ఏళ్ల మధ్య సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ చేయాలనే నియమాన్ని దేశ తొలి రక్షణ దళాధిపతి, దివంగత బిపిన్ రావత్ వ్యతిరేకించారు. వీరిలా నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన మానవ వనరులను మరో 15 సంవత్సరాలు ఉపయోగించడం ఆర్మీకి ఎంతో ప్రయోజనకరమని ఆయన విశ్వసించారు. 62 సంవత్సరాల వయస్సులో ఉన్న ఒక సైనిక అధికారి ఆశించిన సామర్థ్యం, నాణ్యత, వేగంతో సేవలను అందించగలిగినప్పుడు 32-36 సంవత్సరాల మధ్య వయస్సుగల జవాన్ ఏ కారణం చేత ఆవిధంగా పనిచేయలేడనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలని ఆయన ప్రభుత్వానికి లిఖితపూర్వక ప్రతిపాదనను సమర్పించారు. అయితే, సైనికుల రిటైర్మెంట్ వయస్సు, సైన్యం సగటు వయస్సు ఎంత ఉండాలనే దానిపై సైన్యంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. యుద్ధం ప్రజలకు హాని కలిగిస్తుంది. ఈ ప్రపంచం యుద్ధం నుండి విముక్తి పొందితే మంచిది. ప్రపంచంలో యుద్ధానికి, సైన్యానికి ఖర్చు చేసే భారీ మొత్తాన్ని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించినట్లయితే ప్రపంచ ముఖచిత్రమే మారిపోతుంది. కానీ దాడి, దురాక్రమణ, యుద్ధం నిజమైనప్పుడు, దేశ ప్రయోజనాల కోసం సైన్యానికి డబ్బు కేటాయించేందుకు ఏ దేశమూ ఏమాత్రం వెనుకాడదు. సైన్యం సగటు వయస్సు తగ్గింపును, సైన్యం మీద చేసే ఖర్చు తగ్గింపును కారణంగా చూపించిన మోడీ ప్రభుత్వం 2022 నుండి 'లెఫ్టినెంట్' స్థాయి కంటే దిగువన ఉన్న అన్ని శాశ్వత పోస్టులకూ నియామకాలను నిలిపివేసింది. 'అగ్నిపథ్' ద్వారా మాత్రమే సైనిక నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. వాస్తవం ఏమిటంటే%ొ%సైన్యానికి, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ అగ్నిపథ్ ప్రాజెక్టును ఉపసంహరించు కోవాలని, సైన్యంలో భారీ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి%ొ%వామపక్షాలు మినహా ఏ బిజెపి యేతర పార్టీ కూడా చొరవ తీసుకోలేదు. 17 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులను 'అగ్నివీర్ ప్రాజెక్ట్' కింద 4 సంవత్సరాల పాటు సైన్యంలో నియమించుకుంటారు. ఏటా 46,000 మంది అగ్నివీర్ సిబ్బందిని నియమిస్తారు. వీరిలో 75 శాతం మంది (34,500) 4 సంవత్సరాల తర్వాత 25 సంవత్సరాల వయస్సులో రిటైర్ అవుతారు. మిగిలిన 25 శాతం మంది (11,500) 4 సంవత్సరాల తర్వాత శాశ్వత సైనిక సిబ్బందిగా నియమితులవుతారు. ఇతర శాశ్వత నియామకాలేవీ ఉండవు. 2019 జనవరి 1 నాటికి, సైన్యంలో 1,04,653 ఖాళీలు ఉన్నాయి. 2019 నుండి 2023 వరకు నాలుగు సంవత్సరాలలో శాశ్వత నియామకాలు జరగలేదు. 2025 వరకు శాశ్వత నియామకాలు ఉండవు. సంవత్సరానికి సగటున 55,000 ఉద్యోగ విరమణలతో 2026 జనవరి 1 నాటికి సైన్యంలో (1,04,653 ం 55,000 7) 4,89,653 ఖాళీలు ఉంటాయి. 12 లక్షల మంది సైనికుల స్థానంలో 7 లక్షల మంది సైనికులు ఎంత పని చేయగలరు? అత్యవసర సమయాల్లో సైన్యానికి సహాయం చేయగల సెంట్రల్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్‌లో 2022 జనవరి1 నాటికి 2,50,000 ఖాళీలు ఉన్నాయి. సైన్యంలో ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలున్న సమయంలో ఒకవేళ యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వస్తే! పౌర రక్షణ మాటేమిటి? దేశం ఇబ్బందుల్లో పడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2026 నుండి ఏటా 11,500 మంది అగ్నివీర్‌లను శాశ్వత స్థానాలకు నియమిస్తారు. చాలా పెద్ద సంఖ్యలో సైనికులు ఉద్యోగ విరమణ చేస్తారు. కాబట్టి 2026 నుండి, ఈ 7 లక్షలుగా వున్న సైన్యం సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూనే ఉంటుంది. మూడవది-నాలుగు సంవత్సరాల అగ్నివీర్ లను 6 నెలల నామ్ కే వాస్తే శిక్షణ తర్వాత నేరుగా యుద్ధానికి పంపుతారు. ఏడేళ్ల శిక్షణ తర్వాత సైన్యానికి సహాయకులుగా వెళ్లడానికి కేవలం ఆరు మాసాల శిక్షణతో సైనికులకు సహాయకులుగా పంపడానికి ఎంత వ్యత్యాసం వుంటుంది? ఇది ప్రత్యామ్నాయం అవుతుందా? యుద్ధం జరిగే అవకాశం ఉన్న దేశాలు తమ దళాల సంఖ్యను పెంచడంతో పాటు శిక్షణా వ్యవధిని, నాణ్యతను నిరంతరం మెరుగు పరుస్తున్నాయి. యుద్ధ భూమిలో సైనిక శిక్షణ పొందిన శత్రు సైనికులతో పోటీ పడటానికి 6 నెలల శిక్షణతో నాలుగేళ్ల కాంట్రాక్ట్ సైనికులు ఏ మంత్రదండాన్ని ఉపయోగిస్తారు? 2026 నుండి ఏటా 60,000 మందికి బదులుగా 11,500 మంది అగ్నిమాపక సిబ్బందిని శాశ్వత స్థానాలకు నియమిస్తారు. అంటే ఏటా 48,500 శాశ్వత నియామకాలకు అవకాశం తగ్గిపోతుంది. దేశ జనాభాలో 50 శాతం 24 ఏళ్ల లోపువారు. 65 శాతం మంది 35 ఏళ్ల లోపువారు. జనాభా సగటు వయస్సు 27.5 సంవత్సరాలు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి చూసినట్లయితే ప్రస్తుతం దేశంలో నిరుద్యోగం అత్యధిక స్థాయిలో ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉపాధి దాదాపు సున్నా. ప్రభుత్వం సంవత్సరానికి ఉద్యోగ అవకాశాల సంఖ్యను 45,500కు తగ్గించడం ద్వారా నిరుద్యోగుల సంఖ్యను పెంచింది. ఇది ఉద్యోగార్థులను నిరాశపరిచింది. నాలుగేళ్ల తర్వాత రిటైర్ అయిన అగ్నివీర్ లకు ఎటువంటి పెన్షన్ లభించదు. 4 సంవత్సరాల సర్వీస్ సమయంలో తమ నెలవారీ జీతం నుండి 30 శాతం చొప్పున పక్కన పెట్టిన రూ.5,04,000 (వడ్డీని మినహాయించి), ప్రభుత్వం నుండి రూ.6,67,000 పొందుతారు. నాలుగేళ్ల సర్వీస్ తర్వాత, 21-25 సంవత్సరాల మధ్య వయస్కులైన అగ్నివీర్‌లు ప్రతి సంవత్సరం 37,500 మంది తమ ఉద్యోగాలను కోల్పోయి మళ్ళీ ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తారు. 25 సంవత్సరాల వయస్సులో ఉద్యోగం చేస్తూ మళ్ళీ నిరుద్యోగిగా మారడం, నెలవారీ ఆదాయం పూర్తిగా ఆగిపోవడం ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి వున్న సమస్యలు. ఈ 4 సంవత్సరాలు వారికి చదువుకోవడానికి లేదా మరో ఉద్యోగానికి సిద్ధం కావడానికి అవకాశం ఉండదు. కాబట్టి ఈ అగ్నిపథ్ సిబ్బంది అత్యంత పోటీ వాతావరణం వున్న ఉపాధి మార్కెట్‌లో కొత్త ఉద్యోగాలను పొందలేరని భావించవచ్చు. వాస్తవానికి, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యోగ విరమణ చేసిన సైనిక సిబ్బందికి కేటాయించిన 92-95 శాతం స్థానాలు ఎల్లప్పుడూ ఖాళీగా ఉంటాయి. భర్తీ చేయబడవు. ప్రభుత్వం సైన్యం కోసం రిజర్వు చేసిన ఉద్యోగాలను తగ్గించాలన్న 'వ్యూహా'న్ని వేసినప్పుడు అగ్నివీర్ అనే ఈ నాలుగేళ్ల కాంట్రాక్టు కార్మికులను ఉద్యోగ విరమణ తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో నియమించడం చాలా కష్టం. ఈ విషయాన్ని పక్కన పెడితే, రిటైర్ అయిన వారికి ఆర్మీ ప్రదానం చేసే బ్యాచిలర్ డిగ్రీలను ఏ ప్రభుత్వమూ గుర్తించదు.

# పొగాకు రైతుల సాగుగాథలు

బాపట్ల జిల్లా పర్చూరు మండలం వీరన్నపాలెంలో కౌలు రైతు ఆత్మహత్య! ముప్పాళ్ళ మండలంలో కౌలు రైతు ఆత్మహత్య! ఇంకొల్లు మండలంలో కౌలు రైతు ఆత్మహత్యాయత్నం! ఎందుకిలా జరుగుతున్నది? సుమారు 90 నుండి 150 రోజులు కష్టపడి ఆటుపోట్లను తట్టుకొని పొగాకు పంట సాగు చేశారు. పంట వేయక ముందు వివిధ కంపెనీల ప్రతినిధులు గ్రామాల్లో రైతాంగం చుట్టూ తిరిగి 'నల్ల బర్లీ వేయండి. గత సంవత్సరం రేటు ఇంకా రెండు మూడు సంవత్సరాలు ఉంటుంది' అని ప్రోత్సహించారు. ఫలితంగా పొగాకుతో పాటు ఇతర పంటలు వేసే రైతులు అన్నీ వదులుకొని నల్ల బర్లీ పొగాకు ఒక్కటే సాగు చేశారు. గత సంవత్సరం రేటు సంగతి పైవాడికెరుక. ఇప్పుడు ఎంతో కొంతకు కొనే నాథుడు కూడా లేడు. పైగా సంవత్సరం అంతా ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు, ఎరువులు, పురుగు మందుల షాపుల నుంచి అరువు తెచ్చిన రైతులు, కౌలు రైతులు చివరకు కూలీలకు డబ్బులు ఇవ్వలేకపోతున్నారు. భార్య మెడలో బంగారాన్ని తాకట్టు పెట్టినా సరిపోక అప్పుల వారికి మొహం చూపించలేకపోతున్నారు. కనీసం అడుగు ఆకు అమ్మయినా కూలి డబ్బులు తీరుద్దామంటే అది కూడా దారుణంగా ఉంది. అడుగు ఆకు కోస్తే క్వింటాకి రూ.5000 కూలి అయింది. ఆ అడుగు ఆకుని కంపెనీకి అమ్ముకుంటే కేవలం రూ.2500 వచ్చిందంటే పంట పండించడానికి అయిన ఖర్చు, కూలి కలిపి రాకపోయినా.. కూలీలకైన ఖర్చన్నా రాకపోగా అందులో సగం డబ్బు మాత్రమే వచ్చింది. వీటన్నింటి వలన ప్రత్యేకించి కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. నేడు రైతులు కేజీ పొగాకును 30 రూపాయల నుండి 100 రూపాయల వరకు అమ్ముకుంటున్నారు. ఆ కేజీ పొగాకుతో కనీసం 1250 నుండి 2000 సిగరెట్ల వరకూ తయారవుతాయి. అంటే ఒక్కొక్క సిగరెట్టుకు 0.7 గ్రాముల నుండి ఒక గ్రాము వరకు పొగాకు వాడతారు. ఈ క్రమంలో కొంత వృథా అయినా తక్కువలో తక్కువగా సగటున 1250 సిగరెట్లు వస్తాయి. ఒక్కొక్క సిగరెట్టు సగటు ధర రూ.10 అనుకున్నా కేజీ పొగాకు ద్వారా ఉత్పత్తి అయిన 1250 సిగరెట్లను అమ్ముకుంటే కంపెనీకి రూ.12,500 వస్తాయి. రైతులకు పొగాకు కోసం రూ.30 నుండి రూ.100 పోతాయి. అంటే ఒక కేజీ పొగాకు ద్వారా రూ.12,400 ఆదాయం కంపెనీకి వస్తుంది. ఒక ఎకరాకు 12 నుండి 13 క్వింటాళ్ళు పొగాకు పండిస్తున్నారు. అంటే క్వింటా రూ.10,000 చొప్పున 12 క్వింటాళ్లు కొన్నారనుకుంటే రైతులకు రూ.1,20,000 వస్తున్నాయి. రైతు పెట్టిన పెట్టుబడి ఎకరాకు రూ.లక్ష 50 వేలు అయ్యింది. దాంతో రైతుకు ప్రతి ఎకరాకు రూ.30 వేల నుండి రూ.50 వేలు నష్టం వస్తుంది. అదే కంపెనీకి కేజీ పొగాకుతో చేసిన 1250 సిగరెట్లు అమ్ముకోవడం ద్వారా రూ.12,400 వస్తుంది. ఎకరా పొగాకు ద్వారా కంపెనీకి రూ.12 లక్షల 40 వేల ఆదాయం వస్తుంది. ఈ అంకెలు కొంచెం నమ్మడానికి కష్టంగా ఉంటుంది. కానీ ఐటిసి కంపెనీ అనేక వ్యాపారాలు చేస్తుంది. ఇంటర్నెట్‌లో లభించిన సమాచారం మేరకు 2024 సంవత్సరంలో కంపెనీ రూ.20 వేల 751 కోట్ల నికర లాభం పొందింది. ఆ కంపెనీకి రూ.91,826 కోట్ల విలువ గలిగిన స్థిరాస్తులున్నాయి. ఐటిసి కంపెనీ సీఈఓ జీతం నెలకు రూ.రెండు కోట్ల పైనే. అంటే




గంటకు రూ.10 లక్షలు జీతం. మన రైతు సంవత్సరం అంతా ఎండనకా వాననకా ఆరుగాలం కష్టపడి పనిచేసినా ఆయన గంట జీతం అంత కూడా సంపాదించలేకపోతున్నాడు.

క్యాడ్బరీ పరిస్థితి కూడా అలాగే వుంది. నేడు అంతర్జాతీయ మార్కెట్లో కోకో గింజలు కేజీ రూ.800 నుంచి రూ.900 రూపాయలు తక్కువ కాకుండా కొంటున్నారు. కానీ మన రాష్ట్రంలో మాండలిస్ కంపెనీ ఈ కోకో గింజలను కేవలం 450 రూపాయలకే కొంటున్నది. ఒక కేజీ కోకో గింజల నుంచి 800 గ్రాముల కోకో నిబ్స్ వస్తాయి. 400 నుండి 500 గ్రాముల కోకో లిక్విడ్ వస్తుంది. వంద గ్రాముల కోకో చాక్లెట్‌లో 70 గ్రాముల కోకో పదార్థాలుంటాయి. వంద గ్రాములు కోకో లిక్విడ్‌తో పది చాక్లెట్లు వస్తాయి. అలాగే మిల్క్ షేక్ అయితే 12 నుంచి 16 ముక్కలు వస్తాయి. చాక్లెట్లు ఒక కేజీకి సుమారుగా 150 ముక్కలు వస్తాయి. అంటే తక్కువలో తక్కువ కంపెనీకి రూ.16 వేలు వస్తాయి. కానీ రైతుకి ఇస్తున్నది కేజీకి రూ.450 మాత్రమే. అంటే రైతుకిచ్చిన దానికి అదనంగా 40 రెట్లు లాభం కంపెనీకి వస్తుంది. మాండలిస్ కంపెనీ 2022-2023లో రూ.1176 కోట్ల నికర లాభం పొందగా, 2023-2024లో రూ.2020 కోట్ల నికర లాభాలు సంపాదించింది. ఆ కంపెనీ కూడా రూ.5.76 లక్షల కోట్ల విలువ కలిగిన ఆస్తులున్నాయి. ఈ కంపెనీ షేర్ విలువ కూడా 64.14 డాలర్లకు పెరిగింది. ఈ మధ్య కాలంలో చాక్లెట్ల ధర 22 శాతం నుండి 30 శాతం వరకు పెంచారు. క్యాడ్బరీ కంపెనీ ఎమ్.డి స్థాయి అధికారుల జీతాలు నెలకు రూ.64 లక్షల నుండి రూ.96 లక్షల మధ్యలో ఉన్నాయి. అలాగే ఇతర ఉన్నతాధికారులు జీతాలు కూడా లక్షల్లో ఉన్నాయి. కానీ ఈ కంపెనీల లాభాలకు, స్థిరాస్తులకు, ఉన్నతాధికారుల జీతాలకు ముడి పదార్థమే మూలం. ఆ ముడి పదార్థం లేకపోతే కంపెనీ లేదు. లాభాలు లేవు. ఆస్తులు కూడా ఉండవు. కానీ ఆ ముడి పదార్థం పండించే రైతులు, కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారు. వున్న కొద్దో గొప్పో ఆస్తులను కూడా అమ్ముకుంటున్నారు. చివరకు ఆత్మాభిమానంతో అప్పుల వారికి మొహం చూపించలేక అప్పులు తలుచుకుంటూ ఆప్తులను, భార్యాబిడ్డలను కూడా వదులుకొని ఆత్మహత్య చేసుకుంటున్నారు. కంపెనీలు లాభాలతో కోట్లకు పడగలెత్తుతుంటే, పొగాకు సాగు చేసిన కౌలు రైతులు చివరకు ఆత్మహత్య చేసుకుని పాడెక్కుతున్నారు. డబ్బు కంటే విలువైనది ప్రాణం. ఆ విలువైన ప్రాణాన్ని రైతాంగం బలవంతంగా తీసుకుంటున్నారంటే ప్రభుత్వం, ప్రజలు, సభ్యసమాజం ఆలోచించాలి. మీటింగ్‌కి వెళ్తున్నారా అని వెటకారంగా పలకరించటం, మంత్రిగారి దగ్గరికి వెళుతున్నారా, కొనుగోలు ఇంకా ఆలస్యం అవుతుందని హెచ్చరించడం, ధర్నా చేస్తున్నారా ధర ఇంకా పడిపోతుందని బ్లాక్ మెయిల్ చేయడం. ఇదీ కంపెనీల ప్రతినిధులు గ్రామాల్లో చేసే ప్రచారం. వాస్తవంగా పొగాకు వేయమని ప్రజల్లో ప్రచారం చేసి, నమ్మించి మోసం చేసినందుకు ఈ కంపెనీ ప్రతినిధుల మీద ఐపిసి సెక్షన్ 426 కేసు పెట్టాలి. ఇప్పటికీ వ్యవసాయ శాఖ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి సమక్షంలో కంపెనీల ప్రతినిధులు పలు దఫాలు చర్చించారు. అయినా కొనుగోలు వేగవంతం కాలేదు. మంత్రులు చర్చల తర్వాత కూడా కంపెనీలు కొనుగోళ్లు చేయటం లేదు. అంటే ప్రభుత్వ పాత్రని అనుమానించాల్సి వస్తుంది. ఈ పరిస్థితుల్లో... పొగాకు సాగుదారులందరూ ఐక్యంగా పోరాడితేనే పంటకు గత సంవత్సరం ధర సాధించగలుగుతారు.

# వైపరీత్యాల పట్ల అవగాహన ఏదీ

ప్రపంచ వ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతున్నాయి. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లిష్‌లో "డిజాస్టర్" అంటారు. ఇది మధ్యయుగం నాటి ఫ్రెంచి పదం. దీన్ని మూడు భాషా పదజాలల నుంచి గ్రహించారు. అవి.. 1) డస్ (ఐబం), ఆస్టర్ (ూర్‌వతీ) అనే గ్రీకు పదాలు. 2) డెస్ (ఐవం), ఆస్ట్రే (ూర్‌తీవ) అనే ఫ్రెంచ్ పదాలు. 3) డిస్ (ఐఱం), ఆస్ట్రో (ూర్‌తీశీ) అనే లాటిన్ పదాలు గ్రీకు, లాటిన్ భాషల్లో డిజాస్టర్ అంటే 'దుష్ట నక్షత్రం' అని అర్థం. అలానే విపత్తు అనే పదాన్ని ఇంగ్లీషులో డిసాస్టర్ అంటారు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం ప్రభావాల సంఘటనలు , సౌర జ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. విపత్తుల వల్ల 1) వరదలు - 30 శాతంబీ 2) తుపానులు - 21 శాతంబీ 3) కరవు- 19 శాతంబీ 4) మహమ్మారి వ్యాధులు - 15 శాతంబీ 5) భూకంపాలు, సునామీలు - 8 శాతంబీ 6) భూతాపాలు - 4 శాతం 7) హిమపాతాలు - 11 శాతంబీ 8) అగ్ని పర్వతాలు - 1 శాతంబీ 9) కీటక దాడులు - 1 శాతంబీ నష్టాలు సంభవిస్తున్నాయి. డిజాస్టర్ నాలెడ్జ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవు తున్నాయి. దేశంలోని తీర ప్రాంతాలు విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవ వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టి లో విశేషమైన పాత్ర ఇవి పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ.) ఆంధ్రప్రదేశ్‌లో (7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవ వైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పై కోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమ తుల్యత లోపించడం



వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం.. భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. 'ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండ బద్దలు కొట్టింది. 20 ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ, దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 ఏళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్ట పోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్ లో ఏటా 10 బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం ( 8శాతం) గురవుతోంది. ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమా రంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈ రంగం, కొన్ని నష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. హరికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించి నపుడు ఈ బీమా రంగం సాయం అందిస్తున్నది. పర్యావరణ పరిరక్షణ చట్టం(1986)కు అనుబంధంగా తీరప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది. కొన్ని వర్గాల కార్యకలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫలమయింది. విదేశీ నౌకా నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడివడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలు(సీఆర్ జెడ్-1,2,3)గా విభజించారు. ఆయా ప్రాంతాల్లో వివిధ నిర్మాణాలు చేపట్టడానికి నియంత్రణలు విధించాలి. అయితే పలు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగా ఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చారు తప్పితే, నోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలు చేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991 మధ్య కాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు. ఈ నోటిఫికేషన్ అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. అయితే నిబంధనల అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించి ప్రకృతి వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అభివృద్ధి పనుల పేరిట మడ అడవులు, హరితవనాలను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విపత్తుల యాజమాన్య ప్రణాళికల అమలు మొక్కుబడిగా మారాయి. 2011 నుంచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మించతలపెట్టిన బహుళ ప్రయోజక దశాబ్దాల క్రితంనాటి తుపాను షెల్టర్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపరచాల్సిన అవసరం ఉంది. నష్టం అంచనాలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగ స్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా, గొలుసుకట్టు హరిత వనాల పెంపకానికి, మడ అడవుల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ వనీకరణ నిధులను సమకూర్చాలి. వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వ వ్యవస్థల స్పందన బట్టి బాధిత ప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కో గలమనే ధైర్యం కలిగించాలి.